గతుకుల రోడ్లు.. గంటల ప్రయాణం



అధ్వానంగా కురిక్యాల-గర్షకుర్తి రోడ్డు



మధురానగర్ చౌరస్తాలో బోయినిపల్లి రోడ్డు



మానకొండూర్: శంషాబాద్ నుంచి రామకృష్ణాపూర్‌కు వెళ్లే రోడ్డు

గంగాధర: మండలంలోని గతుకుల రోడ్లపై ప్రయాణం ప్రమాదకరంగా తయారైంది. రోడ్లన్ని గుంతలమయం కావడంతో వాహనదారులు, ప్రయాణికులు తంటాలు పడుతున్నారు. అడుగులోతు గుంతలతో అవస్థలుపడుతున్నామని మరమ్మతులపై దృష్టి సారించే వారు కరువయ్యారని వాపోతున్నారు. గ్రామాల్లోని అంతర్గతరోడ్లతో పాటు నిత్యం రద్దీగా ఉండే ప్రధాన రహదారులు సైతం కంకరతేలి, గుంతలు ఏర్పడటంతో కొద్దిపాటి వర్షానికే గుంతలు కుంటలను తలపిస్తున్నాయి. గంగాధర చౌరస్తాలోని నాలుగు వైపుల ఉన్న ప్రధాన రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. చౌరస్తా నుంచి గంగాధర వైపు వెళ్లే ప్రధాన రహదారి ప్రారంభంలోనే కంకరతేలి గుంతల మయంగా మారింది. చౌరస్తా నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు రోడ్డు, ఇరువైపుల డ్రైనేజీ, సెంట్రల్ లైటింగ్ పనులు సుదీర్ఘ కాలం తరువాత పూర్తయయ్యాయి. కాలేజీ తరువాత ఉన్న రోడ్డు అధ్వానంగా ఉంది. ఇదే రోడ్డులో రైల్వే బ్రిడ్జి సమీపం, వివేకానంద విద్యాలయం ఎదటు, మార్కెట్ సమీపంలో బూర్గుపల్లి వరకు చాలా చోట్ల కంకర తేలింది. మండల కేంద్రంలో ఇటీవల గుంతల్లో మట్టిపోసినా వర్షాలకు మట్టి కొట్టుకుపోయి ఎప్పటిలా మారిపోయిందని ప్రజలు వాపోతున్నారు. గుంతల్లో వర్షపు నీరు నిలిచి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు రోడ్లను పరిశీలించి మరమ్మతు చేయించడంతో పాటు కొత్త రోడ్లు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

బురదమయంగా రహదారులు

మానకొండూర్: వర్షాలకు మండలంలోని మట్టి దారులు చిత్తడిగా మారడమే కాకుండా గుంతలు ఏర్పడుతున్నాయి. ద్విచక్ర వాహనదారులు, పాదాచారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రత్యేక అధికారులు గ్రామాలకు వెళ్లే రోడ్లకు మరమ్మతు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

అధ్వానంగా రోడ్లు



పలుగ్రామాల మధ్య ఉన్న లింకు రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. మధురానగర్ చౌరస్తాలో రోడ్లు గుంతలు పడి, నీరు నిలుస్తుంది. చౌరస్తాలోని రోడ్లతో పాటు గ్రామాల మధ్య ఉన్న దారులు మరమ్మతులు చేయాలి.

– పెంచాల మధు, గోపాల్‌రావుపల్లి

పట్టించుకునేవారు లేరు



మట్టి రోడ్లతో పాటు బీటీ రోడ్లు సైతం ధ్వంసమవుతున్నా మరమ్మతు ఎవరూ పట్టించుకోవడం లేదు. కురిక్యాల నుంచి గర్శకుర్తి వెళ్లే రోడ్డుపై అడుగులోతు గుంతలు ఏర్పడ్డాయి. కొత్తరోడ్డు నిర్మించకున్నా కనీసం కంకర పోసి మరమ్మతులైనా చేయండి.

– శ్రీరాం లక్ష్మినారాయణ, తాడిజర్రి

క్లుప్తంగా

అభివృద్ధి పనులు తెలుసుకున్న ట్రైనీ కలెక్టర్



మండల పరిషత్ కార్యాలయంలో ట్రైనీ కలెక్టర్

గంగాధర: మూడు రోజుల శిక్షణలో భాగంగా ట్రైనీ కలెక్టర్ అజయ్‌యాదవ్ బుధవారం మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈసందర్భంగా కార్యాలయ సిబ్బంది ట్రైనీ కలెక్టర్‌కు స్వాగతం పలికారు. అనంతరం మండల వివరాలతో పాటు అభివృద్ధి పనులను తెలుసుకున్నారు. వెంట ఎంపీడీవో రాము, ఎంపీవో జనార్దన్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు

చిగురుమామిడి: జిల్లా వ్యాప్తంగా ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పోస్టుల భర్తీ విషయంపై ప్రభుత్వంతో మాట్లాడుతామని పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి జైపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఆయా పాఠశాలల్లో బుధవారం పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు దుబ్బాక బాల్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. పెండింగ్ బిల్లులు, పీఆర్సీ అమలు క్లీయర్ చేయిస్తామన్నారు. సభ్యత్వ నమోదులో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు వినుగోండ లింగారెడ్డి, ప్రధాన కార్యదర్శి పన్యాల రాజేశ్వర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కుమారస్వామి, రాష్ట్ర బాధ్యులు మురళి, రమణారెడ్డి, శంకర్, మల్లినాథశాస్త్రి, అరుణ, సీనియర్ ఉపాధ్యాయులు బోజనపెల్లి సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజయ్య పలువురు పాల్గొన్నారు.

క్రీడాదుస్తులు పంపిణీ



క్రీడాదుస్తులు పంపిణీచేస్తున్న గణేశ్

శంకరపట్నం: మండలంలోని తాడికల్ గ్రామానికి చెందిన ముదిరాజ్ క్రీడాకారులకు బుధవారం రాణవేని గణేశ్ క్రీడాదుస్తులను అందజేశారు. క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయమని పలువురు సీనియర్ క్రీడాకారులు పేర్కొన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి



సమావేశంలో రిటైర్డ్ పెన్షనర్ల సంఘం సభ్యులు

జమ్మికుంట: పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని రిటైర్డ్ పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు జనార్దన్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు గరిగె చందయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ... పెండింగ్‌లో డీఏ, పీఆర్‌సీ, ఈహెచ్‌ఎస్ అమలు చేస్తూ జిల్లాకు రెండు వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. 30న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద ధర్నా ఉంటుందని, పెన్షనర్లు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ప్రధాన కార్యదర్శి నాగభూషణచారి, ఉపాధ్యక్షుడు వెంకటయ్య, కోశాధికారి వీరస్వామి, గౌరవ అధ్యక్షుడు శీలం మల్లేశం, గాజే గంగయ్య, రహీం, సారభద్రస్వామి, కాంతయ్య, దేవయ్య, హసన్, రామబ్రహ్మం,లక్ష్మయ్య, సమ్మయ్య, రవీంద్రచారి పాల్గొన్నారు.

కల్వర్టుకు మరమ్మతు చేయాలి

వీణవంక: ఘన్ముక్కుల-మల్లన్నపల్లి గ్రామాల మధ్యలోని కల్వర్టు వర్షాలకు దెబ్బతిందని, ఏటా వర్షాలు కురిసినప్పుడు రాకపోకలు నిలిచిపోతున్నాయని సింగిల్ విండో డైరెక్టర్ కట్కూరి మధుసూదన్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం ఘన్ముక్కుల గ్రామంలో మాట్లాడారు. గతంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి చొరవతో తాత్కాలిక మరమ్మతు చేశామని, కానీ ఇప్పుడు కురుస్తున్న వర్షాలకు మళ్లీ రాకపోకలు నిలిచిపోయాయని ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వంతెన నిర్మించాలని కోరారు.

అరెస్ట్‌ను ఖండిస్తున్నాం

జమ్మికుంట: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఉద్యమిస్తున్న పీడీఎస్‌యూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అంగిడికుమార్ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నామని పీడీఎస్‌యూ డివిజన్ అధ్యక్షుడు ఒజ్జా శ్రీకాంత్, కార్యదర్శి అరవింద్ అన్నారు. పట్టణంలో బుధవారం మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థి సంఘాలను అణిచివేస్తుందని, విద్యాశాఖ మంత్రిని నియమించకుండా సమస్యలను గాలికొదిలేస్తున్నారని, అక్రమంగా అరెస్ట్ చేయడమే సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాపాలన అని విమర్శించారు. పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

సంక్షిప్త వార్తలు

▲ హోటళ్లలో తనిఖీలు

జమ్మికుంట: జమ్మికుంట పట్టణంలోని పలు హోటళ్లలో బుధవారం ఫుడ్‌సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. కామారెడ్డి జిల్లా ఫుడ్‌ఇన్‌స్పెక్టర్, కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి సునీత ఆధ్వర్యంలో పలు హోటళ్లలో సోదాలు చేశారు. ఆర్‌టీ బిర్యానీ పాయింట్‌లో కిచెన్, ఆహార పదార్థాలు తనిఖీ చేశారు. బియ్యం, మసాలాల శాంపిల్స్ సేకరించి, ల్యాబ్‌కు పంపిస్తామని తెలిపారు. బిర్యానీ పాయింట్‌పై వచ్చిన ఫిర్యాదు మేరకు తనిఖీలు చేశామని, రిపోర్టు వచ్చాక చర్యలు తీసుకుంటామన్నారు. కాగా.. ఫుడ్‌సేఫ్టీ అధికారుల తనిఖీలతో పట్టణంలోని మిగతా హోటళ్ల నిర్వాహకులు వ్యాపారాలు మూసివేసుకున్నారు.

▲ బంగారు, వెండి పతకాలు అందజేత

చిగురుమామిడి: మండలంలోని బొమ్మనపల్లి జెడ్పీ పాఠశాల విద్యార్థులకు 'రోల్ ఆఫ్ యూత్ ఇన్ బిల్డింగ్ ఏ స్మార్ట్ ఇండియా' అనే అంశంపై సీనియర్, జూనియర్ విభాగాల్లో బుధవారం టాటా బిల్డింగ్ ఇండియా కంపెనీవారు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. సీనియర్ విభాగంలో ప్రథమస్థానం కె. సమన్విత, ద్వితీయస్థానం మామిడి సాత్విక తొమ్మిదో తరగతి, తృతీయస్థానం చట్ల జశ్వధ-పదో తరగతి, జూనియర్స్ విభాగంలో ప్రథమస్థానం కె. సాక్షిత ఏడోతరగతి, ద్వితీయస్థానం దరిపెల్లి యామిని ఎనిమిదో తరగతి, తృతీయస్థానం మామిడి సాహిత్య ఏడో తరగతి విద్యార్థినులు బంగారు, వెండి పతకాలు గెలుపొందారని హెచ్‌ఎం లక్ష్మణ్‌రావు తెలిపారు. అనంతరం పతకాలతో పాటు సర్టిఫికెట్లు అందించినట్లు చెప్పారు.

▲ ఫోన్ అప్పగింత

గన్నేరువరం: మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన మార్గం స్వామి పోగొట్టుకున్న ఫోన్‌ను ఎస్సై తాండ్ర నరేశ్ బుధవారం అందజేశారు. జనవరిలో చొక్కాలపల్లె నుంచి జంగపల్లి గ్రామానికి వెళ్తుండగా ఫోన్ పోయిందని సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేశాడు. ఫోన్‌ను ట్రేస్ చేసి స్వామికి అప్పగించామని, ఫోన్ పోగొట్టుకున్నవారు సీఈఐఆర్ పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై తెలిపారు.

▲ సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలి

హుజూరాబాద్: రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ బస్సెక్కిన ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలిన బాధ్యత డ్రైవర్లపై ఉందని ఎస్‌ఐ యూనిస్ అన్నారు. పట్టణంలోని ఆర్టీసీ డిపోలో బుధవారం ప్రమాద రహిత వారోత్సవల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విధి నిర్వహణలో ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండాలని, సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలన్నారు.

▲ నిజాయితీ చాటుకున్న యువకులు

హుజూరాబాద్‌రూరల్: బస్సులో దొరికిన డబ్బులను పోలీసులకు అప్పజెప్పి యువకులు నిజాయితీ చాటుకున్నారు. బెజ్జంకికి చెందిన విలాసాగరం ప్రమోద్, మోరె ఉదయ్‌కుమార్ బుధవారం పరకాల నుంచి హుజూరాబాద్‌కు వస్తుండగా హుజూరాబాద్ బస్టాండ్‌లో బస్సు దిగే క్రమంలో కవర్ కనిపించింది. అందులో రూ.రెండు లక్షల రూపాయలుండగా బస్సు దిగినవారు ఎవరైనా మర్చిపోయారని వాకబు చేసి హుజూరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో డబ్బులు అప్పగించారు. డబ్బులు పోగొట్టుకున్న వారు స్థానిక పోలీస్ స్టేషన్లో తగిన ఆధారాలతో సంప్రదించాలని ఎస్‌ఐ హైమాద్ అలీ తెలిపారు. డబ్బులను నిజాయితీగా పోలీస్‌స్టేషన్‌లో అప్పగించిన యువకులను పోలీసులు అభినందించారు.

▲ ఆరోపణలు చేయొద్దు

హుజూరాబాద్: సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు తిప్పారపు సంపత్‌పై ఆరోపణలు చేయొద్దని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి భూమయ్య అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. నాగార్జున డైయిరీలో తయారవుతున్న పాలు, పాల పదార్థల నాణ్యత గుర్చి తిప్పారపు సంపత్, డైయిరీ చైర్మన్‌కు మధ్య సంభాషణ జరిగిందే తప్పా డబ్బు విషయంలో కాదని స్పష్టం చేశారు.

▲ కక్ష సాధింపు చర్యలకు పాల్పడొద్దు

నాగార్జున డైయిరీపై నిరాధార ఆరోపణలు చేయొద్దని డైయిరీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఆకునూరి సుధాకర్ అన్నారు. బుధవారం డైయిరీ ఆవరణలో మాట్లాడారు. తిప్పారపు సంపత్ ప్రజా ఆరోగ్య సమితి స్వచ్ఛంద సంస్థకు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేయగా పోలీసులకు ఫిర్యాదు చేస్తే జైల్లో వేశారని, దీంతో డైయిరీపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఆరోపణలు చేసిన వారిపై సీపీకి ఫిర్యాదు చేశామన్నారు.

▲ రమేశ్ కుటుంబానికి అండగా సీపీఐ

చిగురుమామిడి: మండలంలోని సుందరగిరి గ్రామానికి చెందిన యువకుడు శ్రీమూర్తి రమేశ్ (ఆర్‌ఎంపీ)గుండెపోటుతో మృతి చెందగా బుధవారం సీపీఐ జాతీయ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి రమేశ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి కుటుంబానికి సీపీఐ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

▲ బియ్యం అందజేత

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన గన్ను అన్నపూర్ణ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా గ్రామంలోని మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు ఇనుముల బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శి ఇనుముల అశోక్, ఉపాధ్యక్షులు రవీందర్ బుధవారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం సంఘం తరపున 50 కిలోల బియ్యం అందజేశారు.

బడ్జెట్‌పై ఎవరేమన్నారంటే..

ఇల్లందకుంట: రైతులను కేంద్ర ప్రభుత్వం మరోసారి మోసం చేసిందని తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు చెల్పూరి రాములు అన్నారు. 2024–25 సంవత్సరానికి పార్లమెంట్‌లో మంగళవారం కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్ రైతులను ,వ్యవసాయరంగాన్ని మోసం చేసేవిధంగా ఉందన్నారు.

వీణవంక: నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ బీజేపీ దివాలా కోరు తనానికి నిదర్శనంగా ఉందని సీపీఎం మండల కార్యదర్శి పిల్లి రవియాదవ్ విమర్శించారు. మండలంలోని ఎల్బాకలో మాట్లాడారు. అసంఘటిత కార్మికులు, వ్యవసాయ కూలీలు, మధ్యతరగతి వర్గాలను బడ్జెట్ నిరాశపరిచిందని, విదేశీ పెట్టుబడుదారులకు, కార్పొరేట్లను సంతృప్తి పరిచే విధంగా ఉందని విమర్శించారు.


హుజూరాబాద్: బడ్జెట్‌లోరాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గండు ప్రశాంత్‌యాదవ్ అన్నారు. విభజన చట్టం కింద ఏపీకి నిధులు ఇచ్చి తెలంగాణకు మొండి చేయ్యి చూపడం ఏంటని ప్రశ్నించారు.

శంకరపట్నం: తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం మొండి చెయ్యి చూపిందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్‌కుమార్ ఆరోపించారు. మండలంలోని కేశవపట్నంలోమాట్లాడారు. తెలంగాణపై ప్రేమ ఉంటే బీజేపీకి చెందిన 8 మంది ఎంపీలు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

జమ్మికుంట: కేంద్ర మంత్రిగా బండి సంజయ్ ఉండి నిధులు రాబట్టడంలో పూర్తిగా విఫలమయ్యారని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి అన్నారు. పట్టణంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. విభజనలోని ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు.

కేటీఆర్ జన్మదిన వేడుకలు

సాక్షి నెట్‌వర్క్: చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లో బుధవారం మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్‌ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్‌చేసి స్వీట్లు,పండ్లు పంపిణీ చేశారు. అక్కడక్కడ మొక్కలు నాటారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో కేటీఆర్ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడంలో విశేష కృషి చేశారని పలువురు కొనియాడారు.



తిమ్మాపూర్‌లో మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకల్లో రావుల రమేశ్, నాయకులు

సమాచారం

శంకరపట్నం ఎంపీడీవోగా కృష్ణప్రసాద్

శంకరపట్నం: శంకరపట్నం ఎంపీడీవోగా కృష్ణప్రసాద్ బుధవారం విధుల్లో చేరారు. ములుగు జిల్లా మంగపేట ఎంపీడీవోగా పనిచేస్తున్న ఆయన బదిలీపై శంకరపట్నం వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఎంపీవో బషీరొద్దీన్, సూపరింటెండెంట్ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ సదాశివ రెడ్డి, కార్యదర్శులు కృష్ణప్రసాద్ సన్మానించారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మహేశ్

చొప్పదండి: చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియామకమైన కొత్తూరి మహేశ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఉపాధ్యక్షుడిగా మునిగాల రాజేందర్, సభ్యులుగా చుప్ప శ్రీనివాస్, జక్కుల అనిల్ కుమార్, పెరుమాండ్ల రవీందర్, ఈర్ల స్వామి, గోస్కుల కొమురెల్లి, ఎల్లాల ఆదిరెడ్డి, కొత్తపల్లి నవీన్, పత్తిపాక నరేశ్, జాతరగొండ ఓదయ్య చిలుక సంజీవ్, అడ్డిదారుల కోటాలో యాంసాని సాంబయ్య, పట్వారి కిషన్ నియామకమయ్యారు. మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ, పీఏసీఎస్ చైర్మన్ మల్లారెడ్డిలు బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. నూతన చైర్మన్‌కు కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షుడు ముద్దం తిరుపతిగౌడ్, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

మున్సిపల్ మేనేజర్‌గా రాజిరెడ్డి

జమ్మికుంట: జమ్మికుంట మున్సిపల్ మేనేజర్‌గా రాజిరెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల బదిలీల్లో సిరిసిల్ల మున్సిపల్ నుంచి జమ్మికుంటకు రాగా జమ్మికుంట మున్సిపల్ మేనేజర్‌గా విధులు నిర్వహించిన భూపాల్‌రెడ్డి హుజూరాబాద్ మున్సిపల్‌కు బదిలీపై వెళ్లారు. జమ్మికుంట మున్సిపల్ అకౌంటెంట్ విమల, జూనియర్ అసిస్టెంట్లు మధుసూదన్, భవర్‌సింగ్, బిల్ కలెక్టర్లు పాతకాల సంపత్, రామగిరి బాల గంగాధర్ తిలక్ బదిలీ కాగా మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు, కమిషనర్ ఎండీ అయాజ్ ఘనంగా సన్మానించారు. ఏఈ వరజ్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, వాణి , హెల్త్ అసిస్టెంట్ మహేశ్ సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్‌గా కొండల్

మానకొండూర్: మండలంలోని గంగిపల్లి తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్‌గా కొండల్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడి బ్యాంకు మేనేజర్ రాజు జగిత్యాలకు బదిలీపై వెళ్లారు. కొండలును పలువురు శాలువాలతో సన్మానించారు.

ఎంపీవోగా శ్రీనివాస్

గన్నేరువరం: గన్నేరువరం ఎంపీవోగా శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గన్నేరువరం ఎంపీవోనర్సింహారెడ్డి కొత్తపల్లి మండలానికి బదిలీపై వెళ్లగా, అక్కడ విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ గన్నేరువరం వచ్చారు.

వికసిత్ భారత్ లక్ష్యంగా బడ్జెట్

చొప్పదండి: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వికసిత్ భారత్ లక్ష్యంగా బడ్జెట్ ప్రవేశపెట్టిందని బీజేపీ జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ అన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ... అన్ని వర్గాల ప్రజలకు కేంద్ర బడ్జెట్‌ను రూపొందించారని, వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు, మహిళా సాధికారతకు పెద్ద పీట వేశారని కొనియాడారు.

డ్రైయినేజీలోకి దూసుకెళ్లిన లారీ



శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం గ్రామంలో బుధవారం డ్రైయినేజీలోకి లారీ దూసుకెళ్లింది. ఇరుకుగా ఉన్న రోడ్డుపై కరీంపేటవైపు వెళ్తున్న లారీఎదురుగా వస్తున్న ఆటోను తప్పించే ప్రయత్నంలో అదుపు తప్పి డ్రైయినేజీలోకి వెళ్లి దిగబడింది.

కారు–బైక్ ఢీ

మండలంలోని తాడికల్ గ్రామంలో బుధవారం కారు–బైక్ ఢీకొనడంతో ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. మానకొండూర్ మండలం అన్నారం గ్రామానికి చెందిన రాజయ్య తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం నుంచి బైక్‌పై స్వగ్రామానికి వస్తుండగా కరీంనగర్ నుంచి వరంగల్ వైపు వెళ్తున్న కారు ఢీకొట్టింది. ప్రమాదంలో రాజయ్యకు తీవ్రగాయాలు కాగా స్థానికులు 108లో కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు.

వర్షాలకు కూలిన ఇళ్లు



కోరపల్లిలో కూలిపోయిన ఇల్లు

జమ్మికుంట: వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని కోరపల్లి గ్రామంలో పలు ఇండ్లు పాక్షికంగా కూలిపోయాయి. గ్రామానికి చెందిన ఆరెల్లి రాజేందర్, ఎల్లయ్య, తాళ్లపెల్లి మొండయ్యకు చెందిన పెంకుటిళ్లు కూలిపోయాయి. ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని మోకుదెబ్బ గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గండి రంజిత్‌కుమార్, గ్రామస్తులు కోరుతున్నారు.

వీణవంక: మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో గట్టు రవీందర్‌కు చెందిన వర్షాలకు కూలింది. ఐదురోజులుగా ముసురు వానకు ఇంటి పైకప్పు, గోడలు పూర్తిగా తడిసి కూలిపోయిందని బాధితుడు వాపోయాడు. ప్రభుత్వం కలుగజేసుకొని సాయం అందిచాలని వేడుకున్నాడు.

కు.ని శిబిరం

హుజూరాబాద్: పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో బుధవారం కుటుంబ నియంత్రణ శిబిరం నిర్వహించారు. శిబిరం విజయవంతమైందని డిప్యూటీ సర్జన్ డాక్టర్ పి. శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. వివిధ గ్రామాల నుంచి 48 మంది హాజరు కాగా వారిలో 45 మందికి శస్త్ర చికిత్స చేశామన్నారు.



ఘనంగా వన మహోత్సవం

చొప్పదండి: పట్టణంలోని గుమ్లాపూర్ ఎక్స్ రోడ్డు సమీపంలో బుధవారం మున్సిపల్ పాలకవర్గం, అధికారులు వన మహోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజులు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. నాటిన మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత మున్సిపల్ సిబ్బంది, అధికారులదే అని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ప్రశాంత్, కౌన్సిలర్లు కొట్టె అశోక్, కొత్తూరి మహేశ్, వడ్లూరి గంగరాజు, నాయకులు నలుమాచు రామకృష్ణ, పెరుమాండ్ల గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

గుర్రం జాషువా వర్ధంతి

హుజూరాబాద్: పట్టణంలోని మానవవాద నిలయంలో విజ్ఞాన వికాస కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం గుర్రం జాషువా వర్ధంతి నిర్వహించారు. కేంద్రం నాయకులు జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. జాషువా రచనలు ఎంతోమందికి ప్రేరణ కలిగించాయని, ప్రజల్లో చైతన్యం నింపారని, ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్టిస్ట్ చౌడమల్లా నాగరాజు, నాయకులు కొంకటి స్వామి, భోగం రమేష్, రుద్రరపు రామచంద్రం,రాం సారయ్య,రాం శ్రీనివాస్, కల్వల మల్లయ్య, మోలుగురి ప్రభాకర్, అశోక్, ఆకునూరి అచ్చుత్, దాట్ల ప్రభాకర్, పోచంపల్లి సదయ్య, పెండ్యాల మహేందర్, యం అశోక్, దాట్ల ప్రభాకర్ తదితరులు ఉన్నారు.



నివాళి అర్పిస్తున్న నాగరాజు,స్వామి తదితరులు

వొడితెల రాజేశ్వర్‌రావుకు నివాళి

హుజూరాబాద్: పట్టణంలో బుధవారం రాజ్యసభ మాజీ సభ్యుడు వొడితెల రాజేశ్వర్‌రావు వర్ధంతి నిర్వహించారు. సైదాపూర్ క్రాస్ రోడ్డులో రాజేశ్వర్‌రావు విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్, కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్, మానకొండూరు మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. రాజేశ్వర్‌రావు ప్రజల కోసం చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలకు వొడితెల ప్రణవ్ వాటర్ ఫ్యూరిఫైర్ అందజేశారు.

హుజూరాబాద్‌రూరల్ : మండలంలోని సింగాపూర్ గ్రామం కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో రాజేశ్వర్‌రావు చిత్రపటానికి కళాశాల డైరెక్టర్ రాజేశ్వర్‌రావు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. మండలంలోని శాలపల్లిలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో రాజేశ్వర్‌రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు వేల్పుల విజయ్‌కుమార్, అరుకుల విష్ణు, జడల అశోక్, కంది నరసింహారెడ్డి, జడల సుధాకర్, దుస సతీష్, కంది ప్రభాకర్‌రెడ్డి, జడల పోచయ్య తదితరులున్నారు.



వాటర్ ఫ్యూరిఫయిర్ అందజేస్తున్న ప్రణవ్

గెలుపే లక్ష్యంగా పనిచేయండి

మానకొండూర్: స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిని మల్లేశం అన్నారు. మండల కేంద్రంలో బుధవారం బీజేపీ మానకొండూర్ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. మండలంలో నెలకొన్న సమస్యలపై తీర్మానం ప్రవేశ పెట్టారు. అనంతరం మాట్లాడుతూ... దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ సుస్థిర పాలన అందిస్తున్నారని, కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి, రంగు భాస్కరాచారి, మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్, నాయకులు సాలు అజయ్ వర్మ, కత్తి ప్రభాకర్, సొన్నాకులు శ్రీనివాస్, అంబటి తిరుపతి రాజ్, మియాపురం లక్ష్మణాచారీ, అప్పని తిరుపతి పూదరి రమణ, నందగిరి బలరాం, బాషబోయిన ప్రదిప్‌యాదవ్, రమేష్ పట్లే, అడప రవి, మాచర్ల కోటేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.